తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

శుక్రవారం

28 మార్చి 2025

పేజీలు : 8


## సమాజ సేవలో యువత ముందు ఉండాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,మార్చి 27(జనంసాక్షి) :**
సమాజ సేవలో యువత ముందు ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బోస్ ఫెలోషిప్ వాలంటీర్లు చేపట్టిన యంగ్ ఓరిటర్ ప్రోగ్రాం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి కనీస అభ్యసన సామర్థ్యాలు అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అన్నారు. సామాజిక ఆర్థిక కారణాల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో కొంతమేర తల్లిదండ్రులు పిల్లల చదువులపై అధికంగా శ్రద్ధ పెట్టలేక పోవచ్చని, ఈ కారణంగా విద్యార్థులు వెనుకంజలో ఉండకుండా సంబంధిత గ్రామాల యువత ముందుకు వచ్చి ఆ విద్యార్థులకు మెరుగైన విద్య అందేందుకు స్వచ్ఛందంగా పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. డిగ్రీ చదివే విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంచుకొని దేశానికి ఉపయోగపడే కార్యక్రమాలను కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. యువత వారి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కనీస అభ్యాసన సామర్థ్యాలు కల్పించేందుకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. సమాజానికి మంచి చేసే కార్యక్రమాలను చేపట్టే యువతకు జిల్లా యంత్రాంగం తరుపున సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ అందించడానికి ముందు ఉంటామని కలెక్టర్ తెలిపారు. యువత మంచి మార్గంలో నడుస్తూ గొప్ప విజయాలు సాధించాలని, సమాజ శ్రేయస్సు కొరకు మరింత ఉన్నతమైన కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ ముగింపు కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ప్రాథమిక తరగతి పిల్లలు నిర్వహించిన వివిధ నృత్య ప్రదర్శనలు వీక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, ఏం.ఎం.ఓ డాక్టర్ పీఎం షేక్, యంగ్ ఓరెటర్ విద్యార్థిని విద్యార్థులు, బోస్ ఫెలోషిప్ వాలంటీర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశించుకున్న లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

వార్తా 2వ పేజీలో

## 90% ఇంటి పన్ను వడ్డీ రాయితీని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

### మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్



**సుల్తానాబాద్,మార్చి 27(జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తున్న 90% ఇంటి పన్ను రాయితీని మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల ప్రజలు సద్వినియోగం చేసుకొని సకాలంలో ఒకేసారి ఇంటి పన్నులు చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ నియాజ్ మాట్లాడుతూ ఈనెల 31 వరకు ఇట్టి రాయితీని ప్రభుత్వం చివరి రోజుగా గడువు ఇచ్చారని మున్సిపల్ పరిధిలోని అన్ని వర్గాల ప్రజలు ఇట్టి సదవకాశాన్ని వన్ టైం సెటిల్మెంటును సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ సూచించారు. ఎక్కువ సమయం లేనందున ప్రజలందరూ త్వరితగతిన ఇట్టి 90% వడ్డీ రాయితీ తో కొంత ఉపశమనం కలుగుతుందన్నారు. మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు



**సుల్తానాబాద్,మార్చి 27(జనంసాక్షి) :**
పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు ఇఫ్తార్ విందును జిల్లా అదనపు కలెక్టర్ వేణు, తహసిల్దార్ రామచంద్రరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, తో పాటు కాంగ్రెస్ పార్టీ

## రాజీవ్ యువ వికాసం గడువు పెంచాలి

### ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు ఆవునూరి సతీష్



**సుల్తానాబాద్,మార్చి 27(జనంసాక్షి) :**
ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం సంక్షేమ పథక గడువును ప్రభుత్వం పునరాలోచించి పెంచాలని ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షులు ఆవునూరి సతీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా యువత విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలంటే వివిధ రకాల సర్టిఫికెట్లను తహసిల్దార్ కార్యాలయం నుండి తీసుకోవాల్సి ఉన్నందున సమయం లేకపోవడంతో ఏప్రిల్ 5వ తేదీ వరకే గడువు పెట్టడంతో నిరుద్యోగులు యువత విద్యార్థిని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. సర్వర్ ప్రాబ్లం తో తహసిల్దార్ కార్యాలయాలలో సర్టిఫికెట్లు ఆలస్యం అవుతున్న దృశ్య ప్రభుత్వం పునరాలోచన చేసి గడువును పెంచాలని ఆవునూరి సతీష్ కోరారు. ఈ సందర్భంగా ఆవునూరి సతీష్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఇవ్వకుండా పార్టీలకతీతంగా అన్ని వర్గాలకు నిరుద్యోగ యువతీ యువకులకు విద్యార్థులకు ఇట్టి పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని రాజీవ్ యువ వికాస పథకాన్ని రాజకీయ కోణంలో కాకుండా అన్ని వర్గాల నిరుపేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వారి కుటుంబాలకు లబ్ధి చేకూర్చే విధంగా ఉండాలని ఆవు నూరి సతీష్ సూచించారు. రాజీవ్ యువ వికాస పథకం అమలులో కాంగ్రెస్ పార్టీ కి చెందిన వారిని ఎంపిక చేస్తే ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేసి ప్రజలందరినీ చైతన్యం చేస్తామని ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షులు ఆవు నూరి సతీష్ పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సంబంధిత అధికారులు రాజీవ్ యువ వికాస పథకం అమలు చేసే విధానాన్ని స్పష్టం చేయాలని ఆవునూరిసతీష్ డిమాండ్ చేశారు.



## సింగరేణి ఏరియా హాస్పిటల్ లో పేషేంట్ల ఇబ్బందులను తొలగించండి..

- ఆర్థో ఓపీ, జనరల్ ఓపీ లలో ఏదో ఒక దానిని మార్చి పేషేంట్లకు సౌలభ్యం గా వైద్యం అందించండి..

- ఏఐటియుసి నాయకుల డిమాండ్..

**గోదావరిఖని, జనంసాక్షి:**
సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లో ఉన్న ఏరియా హాస్పిటల్లో వైద్యం కోసంవచ్చే పేషేంట్లు హాస్పిటల్లో ఆర్థో ఓపీ, జనరల్ ఓపీ గదులు దగ్గర గా ఉండడం తో క్యూ లైన్ లో

మిగతా2లో

## మాల్ ప్రాక్టీస్‌కు ప్రయత్నించిన ఘటనలో 11 మంది పై కేసు నమోదు

### జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 27 (జనం సాక్షి)
కామారెడ్డి జిల్లాలోని జుక్కల్ మండలంలో బుధవారం జరుగుతున్న పదవ తరగతి గణితం పరీక్ష ల్లో మాల్ ప్రాక్టీస్ కు ప్రయత్నించిన కేసులో 11 మంది పై కేసు నమోదు కాగా 8 మందిని అరెస్టు చేశామని ముగ్గురు పరారీలో ఉన్నట్లు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 64 సెంటర్లలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్న సమయంలో జుక్కల్ జిల్లా పరిషత్ హైస్కుల్లో కొంతమంది మాల్ ప్రాక్టీస్ చేసే ప్రయత్నం చేయగా వెంటనే డిఈఓ పోలీసులు కలిసి ప్రయత్నాన్ని విఫలం చేశారని ఆయన తెలిపారు. ఇందులో కీలకపాత్ర పోషించిన 8 మందిని అరెస్టు చేయడం జరిగిందని, వారిని జువైనల్ కోర్టులో హాజర్ పరచడం జరుగుతుందన్నారు. జుక్కల్?లో మాల్? ప్రాక్టీస్?కు యత్నించిన ఘటనలో 11 మందిపై కేసు నమోదైందనీ. వీరిలో ముగ్గురు పరారీలో ఉన్నారన్నారు. అరెస్టు చేసిన ఎనిమిది మందిలో ఇద్దరు విలేకరులు కూడా ఉన్నారన్నారు. ఆయన

మిగతా9లో



### సింగరేణి ఏరియా హాస్పిటల్ లో

## పేషేంట్ల ఇబ్బందులను తొలగించండి..



పేషేంట్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే హాస్పిటల్ యాజమాన్యం ఇట్టి ఓ.పి గదులను ఒకే చోట కాకుండా వేరే చోటికి మార్చి వారి ఇబ్బందులను తొలగించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, సహాయ కార్యదర్శి రంగు శ్రీను లు ఒక ప్రకటన లో యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. రెండు ఓ.పి గదులు ఒకే దగ్గర ఉండడం వల్ల అక్కడికి వైద్యం కోసం వచ్చే పేషేంట్లు క్యూ లైన్ లో అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. ఇట్టి విషయాన్ని గత కొన్ని నెలల క్రితం యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి మాట్లాడడం జరిగిందని, కాని అధికారులు ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల ఆర్థో ఓపీ మరియు జనరల్ ఓ.పి లకు వచ్చే పేషేంట్లు క్యూ లైన్ లో ఇరుకుగా ఉంటూ అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు, సింగరేణి యాజమాన్యం స్పందించి ఆర్థో ఓపీ గాని జనరల్ ఓపీ గదులలో ఏదో ఒక దానిని ఇతర చోటకు మార్చి ఔట్ పేషెంట్ లకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



## ఫ్రీగా పిల్లలకు కుంగ్ ఫు , ఉషు శిక్షణ కార్యక్రమం...

**గంభీరావుపేట మార్చి 27 (జనం సాక్షి)**
మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ఆవరణలో విక్రమ్ ఆధ్వర్యంలో పిల్లల ఆరోగ్యం బాగుండాలని నేపథ్యంతో కరాటే శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ శిక్షణ ద్వారా పిల్లలు తెలివితేటలు, పెరగడంతో పాటు,తాముకు, బరువు అధికంగా పెరగకుండా ఉంటుందని, మానసిక ఒత్తిడి కి లోన్ కాకుండా, తాము ఆత్మ రక్షించే కునే ప్రయత్నమే కాకుండా ఆరోగ్యం కూడా బాగుంటుందని, ఎప్పుడు ఇంటిలోనే ఉండకుండా ఇలాంటి కార్యక్రమాలకు పిల్లలను ప్రోత్సహించాలని తద్వారా పిల్లల ఆరోగ్యంతో పాటు ఎదుగుదల వారి రక్షణ ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో దాదాపు 70 మంది పిల్లలు హాజరవుతున్నారని ఇంకా ముందుకు రావాలని సూచించారు.





## లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ఈవోగా రాములు

**ఎడపల్లి, మార్చి 27 ( జనంసాక్షి ) :**
దక్షిణ భారతదేశంలోనే ప్రసిద్ధిగాంచిన అష్టముఖి కోనేరు గల జాన్కంపేట్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ కార్య నిర్వహణ అధికారిగా నాయకం రాములు గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఈనెల 29వ తేదీన శనివారం అమావాస్య పురస్కరించుకొని భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో పాటు కోనేరు వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుత ఎండాకాలంలో భక్తులకు ఎలాంటి మంచినీటి వసతిని కల్పించే విధంగా ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని కార్య నిర్వహణ అధికారి నాయకం రాములు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి రఘు ఉన్నారు.

## ఈద్గా, ఖబ్రస్తాన్ లను సందర్శించిన మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్..

**జమ్మికుంట, మార్చి 27 (జనం సాక్షి) :**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఈద్గా, ఖ బ్రస్థాన్ లను గురువారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ రానున్న రంజాన్ ఉపవాసాల అనంతరం ముస్లిం సోదరులు నమాజ్ చేసేందుకు వచ్చే ఈద్గా ప్రాంతాన్ని, రంజాన్ నమాజ్ అనంతరం పూర్వీకుల సమాధుల వద్దకు వెళ్లడానికి ఖబ్రస్థాన్ లలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను పారిశుద్య కార్మికులతో శుభ్ర చేయించడం జరిగిందన్నారు. ఈద్గా, ఖబ్రస్థాన్ లలో ప్రహరీ గోడలకు, ఈద్గా ప్రదేశంలో రంగులు వేసి సర్వాంగసుందరంగా అలంకరించినట్లు ఆయన తెలిపారు. కమిషనర్ మహమ్మద్ అయాజ్ వెంటా శానిటరీ ఇన్స్పెక్టర్ సదానందం, పలువురు పాల్గొన్నారు.



## స్పందన అనాధాశ్రమంలో ఘనంగా పల్లె సిద్ధాంత్ గౌడ్ జన్మదిన వేడుకలు

**జమ్మికుంట, మార్చి 27 (జనం సాక్షి):**




జమ్మికుంట మండలం కొత్తపల్లిలోని స్పందన అనాధాశ్రమంలోపిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ కుమారుడు సిద్ధాంత్ గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తదుపరి పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పిల్లలకు మధ్యాహ్న భోజనాన్ని సమకూర్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్, గండి రంజిత్ కుమార్ గౌడ్, బండారి శ్రీనివాస్ యాదవ్, తాటిగంటి వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళ శిబిరం

**శంకరపట్నం మార్చి 27 (జనంసాక్షి)**



కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కరీంపేట గ్రామంలో ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని నిర్వహించారు. డా.మనోచిత్ర ఆధ్వర్యంలో 51మంది గ్రామ మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. 20 మంది మహిళల రక్త నమునాలను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి డైగ్నోస్టిక్స్ పంపించినట్లు డా.మనోచిత్ర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సరస్వతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్యం రాజ్యాంగం పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి: కేకే

ముస్తాబాద్ మార్చి 27( జనం సాక్షి):
ముస్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో మాతృశ్రీ గార్డెన్ లో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ జై బాబు జై భీమ్ జై సంవిధాన్ మండల స్థాయి సదస్సులో సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ బాపు జై భీమ్ గ్రామ స్వరాజ్యం రాజ్యాంగ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. మాత్మ గాంధీ చూపిన మార్గంలో నడుస్తూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని తయారు చేసిన దేశ ప్రజలకు ఫలాలు అందించిన ఘనత అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదా గళ్ళ నాయకులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్లేట్లు బహుకరణ

**కథలాపూర్, మార్చి 27,( జనం సాక్షి ):**
కథలాపూర్ మండలం అంబారిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో రాచమల్ల నవీన్ స్కూల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేయడానికి 100 ప్లేట్లు డొనేట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబారిపేట మాజీ సర్పంచ్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జవ్వాజి రవి, ప్రధాన ఉపాధ్యాయుడు కిషన్ రావు, స్కూల్ టీచర్ నాగరాజు, రాజేందర్, తదితరులు పాల్గొనడం జరిగింది.



# నిర్దేశించుకున్న లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

**- రాష్ట్ర పంచాయతీశాఖ కార్యదర్శి డీ.ఎన్.లోకేష్ కుమార్**

**- వృద్ధాప్య ఫించన్ దారులు మరణిస్తే కుటుంబంలో మరొకరికి ఫించన్ మంజూరు వెంటనే చేపట్టాలి**

**- సెర్ఫ్ కార్యక్రమాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన పంచాయతీ కార్యదర్శి**






**పెద్దపల్లి,మార్చి 27(జనంసాక్షి) :**
సెర్ఫ్ క్రింద నిర్దేశించుకున్న లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీ శాఖ కార్యదర్శి డీ.ఎన్.లోకేష్ కుమార్ అన్నారు.గురువారం రాష్ట్ర పంచాయతీ శాఖ కార్యదర్శి డీ.ఎన్.లోకేష్ కుమార్ సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ డి.దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఱఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.రాష్ట్ర పంచాయతీశాఖ కార్యదర్శి డీ.ఎన్.లోకేష్ కుమార్ మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకేపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33% ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకేపి లకు బదిలీ చేయాలని, అదనపు వారి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా రివ్యూ నిర్వహించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో సుల్తానాబాద్, మంథని రహదారి వద్ద మహిళా సంఘాలచే పెట్రోల్ బంక్ ఏర్పాటుకు అనువైన స్థలాలను పరిశీలిస్తున్నామని, త్వరలోనే స్థల ఎంపిక చేసి సంబంధిత ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.రేస్టి ట్రైనింగ్ సెంటర్ త్వరగా ఏర్పాటు చేయాలని,లోన్ బీమా,ప్రమాద బీమా క్లెయిమ్స్ తొందరగా పంపించాలని తెలిపారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ ఎం. కాళిందిని, అడిషనల్ డి ఆర్ డి ఓ రవికుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మీయ మిత్రుని కుటుంబానికి అండగా నిలిచిన చిన్ననాటి మిత్రులు

**- ఆర్థిక సహాయం.. అందించిన- పదవ తరగతి మిత్ర బృందం**

**పెద్దపల్లి,మార్చి 27(జనంసాక్షి) :**
1994-95 సంవత్సరంలో పదవ తరగతి చదివిన స్నేహితులు అందరూ గత 14 రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన ముత్యాల కనకయ్య అనే చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి పదవ తరగతి చదివిన మిత్రులందరు కలిసి రెండు రోజులలో రు.1,00,000/- ఒక లక్ష రూపాయలను జమ చేసి అట్టి రూపాయలను చిన్ననాటి మిత్రుని కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అదేవిధంగా మిత్రుని చిన్న కుమారుడిని 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు నోబెల్ స్కూల్లో ఉచితంగా చదివించడానికి నోబెల్ స్కూల్ కరస్పాండెంట్ ఎర్రోజు మోహన్ రాజ్ ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా టీఎన్జీవో పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు బొంకురి శంకర్ మరియు మాజీ వార్డు సభ్యుదు తబ్రేజ్ లు మాట్లాడుతూ వివిధ దేశాల్లో మరియు వివిధ ప్రాంతాల్లో ఉన్నటువంటి చిన్ననాటి మిత్రులు అందరూ కలిసి ఒక్క మాటతో ఆర్థిక సహాయాన్ని సమకూర్చిన మిత్రులందరినీ మరియు కనకయ్య చిన్న కుమారుడుని ఉచితంగా చదివించడానికి ముందుకు వచ్చిన ఎర్రోజ్ మోహన్ రాజ్ ని అభినందించారు. ఈ కార్యక్రమం లో కాకతీయ టెక్నో స్కూల్ కరస్పాండెంట్ శ్రీధర్, శ్రీకాంత్, రాజేందర్ సింగ్, దయాకర్, ఇనుగంటి సంతోష్ రావు, సత్యం, మనోహర్, సురేష్,మహేందర్, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## పెండింగ్ స్కాలర్షిప్ రియాంబర్స్మెంట్ విడుదల చేయాలి

**- ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి**

**- శనిగారపు రజనీకాంత్.(ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర ఉప అధ్యక్షులు**

**పెద్దపల్లి,మార్చి 27(జనంసాక్షి) :** ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా 4వ మహాసభలు ఎస్ఎఫ్ఐ కార్యాలయం వద్ద నిర్వహించారు .ఈ మహాసభలకు ముందు జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్ ఎస్ఎఫ్ఐ స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం జెండాను ఆవిష్కరించి ప్రారంభించుకున్నారు.ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజినీకాంత్, దామోదర కిరణ్ లు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 7,500 కోట్ల రూపాయల పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబేర్స్మెంట్ బకాయిలు ఉన్నాయి ఒకపక్క విద్యార్థులు పై చదువులకు వెళ్లేందుకు తమ సర్టిఫికెట్లు కోసం కళాశాలకు తిరుగుతున్నారు, ప్రైవేట్ యజమాన్యాలకు రియంబేర్స్మెంట్ ప్రభుత్వం మాకు చెల్లించలేదని విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. రాష్ట్రంలో కేవలం రియంబర్స్మెంట్ ఆధారంగా నడిచే బడ్జెట్ కళాశాలలు దివాలా తీస్తున్నాయి వేల సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలో రెగ్యులర్ ఎంఈఓ డీఈఓ డిప్యూటీఓ, డీఈఓ, పోస్టులు భర్తీ చేయాలి. ప్రభుత్వ పాఠశాలలో నాన్ టీచింగ్ సిబ్బంది స్కావెంజర్ నియమించాలి ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో నివాసం ఉన్న విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచి నూతన మెనూ ప్రకారం పౌష్టికారమైన భోజనం అందించాలి పెండింగ్లో ఉన్న మెస్ బకాయిలు విడుదల చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ల సందీప్ జిల్లాల ప్రశాంత్ లు పాల్గొన్నారు మరియు నాయకులు అరవింద్, ఆదిత్య ,అభిరామ్, సిద్ధార్థ, రాజు ,మణిరత్నం రాజ్ కుమార్ ,శివ తదితరులు పాల్గొన్నారు.



## అర్ధరాత్రి సమయంలో పెద్దపల్లి పట్టణం పరిసరాల్లో రామగుండం పోలీస్ కమీషనర్ ఆకస్మిక తనిఖీ

**పెద్దపల్లి పోలీస్ వారు నిర్వహించిన కమ్యూనిటీ కాంట్రాక్ట్ కార్యక్రమంలో పాల్గొన్న సిపి అంబర్ కిషోర్ ఝా.(ఐపీఎస్)**

**పెద్దపల్లి,మార్చి 27(జనంసాక్షి) :**
రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్., బుధవారం అర్ధరాత్రి పెద్దపల్లి లోని సాగర్ రోడ్డు ప్రాంతం లో పెద్దపల్లి పోలీస్ వారు నిర్వహించిన కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం ను, ఎల్లమ్మ చెరువు కట్ట ప్రాంతం, మున్సిపాల్ కాంప్లెక్స్ ఏరియా ప్రాంతాలను మరియుపట్టణంలో ని ఏటీమ్ సెంటర్ లను ఆకస్మికంగా సందర్శించారు. అర్ధరాత్రి సమయంలో బయట తిరుగు తున్న వారిని ఆపి వారితో మాట్లాదారు. ప్రధానంగా శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా తీసుకుంటున్న ముందస్తు చర్యల్లో భాగంగా స్థానిక పోలీసులు చేపడుతున్న పోలీస్ పెట్రోలింగ్ తోపాటు, రాత్రి సమయంలో అనుమానాస్పదంగా తిరిగే వారి గురించి, గంజాయి, మద్యం సేవించే తిరిగే ఆకతాయిల గురించి, ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద నుండి డ్రోన్ ద్వారా ఆ చుట్టూ ప్రక్కల ప్రాంతాలలో ఎవరైనా ఉన్నారా అని పరిశీలించడం జరిగింది ఎటిఎం సెంటర్ లను సందర్శించి అలారం సిస్టమ్, సిసి కెమెరాల పని తీరు, ఇతర భద్రత విషయాలపై సెక్యూరిటీ గార్డ్ తో మాట్లాడి అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. అదేవిదంగా పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని బ్యాంకులలో అలారం సిస్టం, సీసీ కెమెరాలు పనితీరు, సెక్యూరిటీ గార్డ్స్, ఇతర భద్రత పరమైన ఏర్పాట్లు అని సరిగా ఉన్నాయా లేదా అనేది స్వయంగా వెళ్లి తనిఖీ చేసి సంబందించిన అధికారులతో మాట్లాడి భద్రత చర్యలు సరిగా లేని బ్యాంకు లలో ఏర్పాటు చేసే విధంగా చూడాలని అధికారుల ను ఆదేశించడం జరిగింది. ప్రభుత్వ నిబంధనలు అనుసరించి మద్యం షాపులు, ఇతర వ్యాపార సంస్థలు పాటిస్తున్న సమయపాలనపై పోలీస్ కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ పి కరుణాకర్. స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్ర, ఏసీపి జి కృష్ణ, సిఐలు కే ప్రవీణ్ కుమార్, బి అనిల్ కుమార్, ఎస్ఐలు లక్ష్మణరావు, మల్లేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## రంజాన్ ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్



**పెద్దపల్లి,మార్చి 27(జనంసాక్షి) :**
రంజాన్ మాసం పురస్కరించుకుని గురువారం మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ చందపల్లి రోడ్ లో గల ఈద్గా ప్రార్థన స్థలంలో జరుగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించారు ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ముస్లిం సోదరులు సోదరీమణులు ఎంతో పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆదేశాల మేరకు ఈద్గా వద్ద శానిటేషన్ పనులు పూర్తి కావస్తున్నాయని పండుగ రోజు ఈద్గా వద్ద మున్సిపల్ నుండి శానిటేషన్, త్రాగునీరు ఇతరత్రా ఏర్పాట్లు చేయడం జరుగుతుంది అని అలాగే హిందు పండుగ అయినటువంటి ఉగాది పండుగ ఆదివారం రోజున ఉన్నందున ముస్లిం సోదరులు మరియు హిందు సోదరులు మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని ముందస్తుగా పెద్దపల్లి పట్టణ ప్రజలకు మున్సిపల్ తరుపున ఉగాది మరియు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్,మాజీ కౌన్సిలర్ షాహీధ సబీర్ ఖాన్,సానిటరీ ఇన్స్పెక్టర్ పులిపాక రాజు పాల్గొన్నారు.

**నారాయణపూర్ కొత్తపేటలో**

## ఘనంగా పోచమ్మ బోనాలు

సుల్తానాబాద్,మార్చి 27(జనంసాక్షి) :
మండలంలోని నారాయణపూర్ కొత్తపేట గ్రామంలో గురువారం పోచమ్మ బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇంటికో బోనంతో భారీ ర్యాలీగా వెళ్లి అమ్మవారికి పూజలు నిర్వహించారు. నైవేద్యం ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కల్లేపల్లి శంకర్, కల్లేపల్లి దేవేందర్, తో పాటు గ్రామానికి చెందిన మహిళలు భక్తిశ్రద్ధలతో పోచమ్మ బోనాలలో పాల్గొన్నారు. పోచమ్మ దయవల్ల ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని సుఖ సంతోషాలతో పాడి పంటలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నారు.

## ట్రేడ్ లైసెన్స్ ఫీజు 31వరకు చెల్లించాలి..

**గోదావరిఖని, జనం సాక్షి:**
ఆర్థిక సంవత్సర%శీ% 2025-26 కు సంబందించి డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ ఫీజు లను ఈ నెల 31 లోగా అన్ని వ్యాపార సంస్థలు చెల్లించాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఒక ప్రకటనలో కోరారు. ఏప్రిల్ 1, 2025 నుండి 25 శాతం అపరాధ రుసుం అమలవుతుందని తెలిపారు. కావున వ్యాపారులు అపరాధ రుసుముల బారిన పడకుండా డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ ఫీజులను వెంటనే చెల్లించి నగర పాలక సంస్థకు సహకరించాలని కోరారు.

## ఆర్టీసీ బస్టాండ్ లో చలివేంద్రం ప్రారంభించినా ఎంపీడీవో వీరయ్య



**ముస్తాబాద్ మార్చి 27 (జనం సాక్షి):**
ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో చలివేంద్రం ప్రారంభించినా మండల అభివృద్ధి అధికారి బి బీరయ్య ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రయాణికులకు మంచినీళ్లు తాగడానికి చలివేంద్రాన్ని ప్రారంభించామని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ , ఎలా మల్ రెడ్డి, బిక్షపతి,రాజు ఆర్టీసీ ప్రయాణికులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్, ఏసీపీలను కలిసిన డిపో మేనేజర్



**బోధన్, మార్చి 27 ( జనంసాక్షి ) :**
బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, బోధన్ ఏసిపి శ్రీనివాస్ లతో పాటు పట్టణ సీఐ వెంకటనారాయణ, ఎంవీఐ శ్రీనివాస్ లను గురువారం బోధన్ డిపో మేనేజర్ విశ్వనాథ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. నూతనంగా బోధన్ ఆర్టీసీ డిపోకు బదిలీపై వచ్చిన డిపో మేనేజర్ విశ్వనాథ్ ఈ మేరకు అధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు.



# పంట పొలాలు పరిశీలించిన ఏ ఓ సల్లావుద్దీన్, సిబ్బంది

**ఇకనుండి రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవు. ఎమ్మార్వో మారుతి రెడ్డి..**



**గంభీరావుపేట మార్చి 27 (జనంసాక్షి):**
మండల కేంద్రంలో నిన్నటి రోజు జనం సాక్షితో పాటు వివిధ పత్రిక లో వచ్చినటువంటి పంట తెగుళ్ల పై వచ్చిన వార్తకు, అధికారులు వెంటనే స్పందించి, మండలం లోని తహసీలర్ ఆధ్వర్యంలో రైతులను వ్యవసాయ అధికారులను పిలిపించి మీటింగు ఏర్పాటు చేశారు, వ్యవసాయ అధికారులు రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉండి , వారికి అన్ని విధాల సూచనలు ఇస్తుండాలని ఎమ్మార్వో మారుతిరెడ్డి కోరారు, వీరితోపాటు హార్వెస్టర్ నడిపించే వారికి, తగు సూచనలు చేశారు. రైతులను నిర్లక్ష్యం చేస్తే.ఏ అధికారి క్షమించనని చెప్పారు. ఏ ఓ అల్లావుద్దీన్ మాట్లాడుతూ ఇకనుండి రైతులకు అన్ని విధాల అందుబాటులో ఉంటామని, చెప్పారు. మండల కేంద్రంలో ఉన్నటువంటి వివిధ తెగులకు నష్టపోయిన రైతుల పొలాలు అధికారులు ఏ ఓ, సల్లావుద్దీన్, వారి సిబ్బంది పరిశీలించడం జరిగింది. వరి పంటకు కాండం తొలిచుపురుగు, మరియు తెగుళ్లు, వచ్చినాయని గమనించి వారు రైతులకు నివారణ చర్యలు చేసినారు.కాండం తోటుచు పురుగు నివారణ చర్యాలు'కాల్టాప్ హైడ్రోక్లోరైడ్ 50%. 2500 400 గ్రా / మరిన్ని క్లోరాంటుయోనిలియాల్ 0.6మెల్ లైక్ లేదా గోమ్ / ఎకరం పొలం కు పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులతో పాటు ఊరు పురోహితులు , రాజు పంతులు, రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంకు ప్రారంభించిన రీజినల్ మేనేజర్




**ముస్తాబాద్ మార్చి 27( జనం సాక్షి):**
ముస్తాబాద్ మండల కేంద్రంలోని పోతుగల్ మెయిన్ రోడ్డులో తెలంగాణ గ్రామీణ బ్యాంకు రీజినల్ మేనేజర్ రాజ నరేంద్ర చేతులమీకి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉండడానికి ముస్తాబాద్ పట్టణంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ప్రారంభించడం జరిగింది ఈ యొక్క బ్యాంకు సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకొని బ్యాంక్ అకౌంట్ లో ఓపెన్ చేసి వ్యక్తిగత లోన్లు , గోల్డ్ లోన్లు వ్యవసాయ లోన్లు ప్రభుత్వము సంబంధించిన సబ్సిడీ లోన్లు కూడా అందించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ రవి వర్మ, క్యాషియర్ బుర్ర పరశురాములు గౌడ్, గూడెం బ్యాంకు మేనేజర్ రాజు, అనిల్ పాల్గొన్నారు.

## బోధన్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**బోధన్, మార్చి 27 ( జనంసాక్షి ) :**
బోధన్ మార్కెట్ కమిటీ ఆవరణలో గురువారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బోధన్ సహకార సంఘం చైర్మన్ ఉద్మీర్ లక్ష్మణ్, మార్కెట్ కమిటీ ఇన్చార్జి ఛైర్మెన్ చీల శంకర్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులు దళారులను నమ్మి మోసపోకుండా నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించుకోవాలని కోరారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ కు 2320 రూపాయలు, సాధారణ రకంకు 2300 రూపాయలు అందిస్తుందని అలాగే బోనస్ సైతం వస్తుందని అందువల్ల రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంకు తరలించి మద్దతు ధరను పొందాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం కార్యదర్శి దేశ్ ముఖ్ ఉమాకాంత్, డైరెక్టర్లు పోశెట్టి, భాస్కర్, తోకల సాయన్న, హీర్య నాయక్, బీర్కూర్ శంకర్, రైతులు సాయి, రాముతో పాటు సహకార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**పెద్ద కొడప్గల్ మార్చి 27 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండలంలోని బాబుల్ గావ్ గ్రామంలో గురువారం ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి రూ.10 లక్షల రూపాయలతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఆధ్వర్యంలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## నలంద ప్రీ ప్రైమరీ విధ్యార్థుల ఎక్స్ పో



**ఆర్మూర్, మార్చి 27 ( జనం సాక్షి ):**
ఆర్మూర్ పట్టణ పరిధిలోని మామిడిపల్లి నలంద ప్రీ ప్రైమరీ విద్యార్థుల ప్రతిభ ఎక్స్ పో ఎంతగానో ఆకట్టుకున్నాయి. స్కూల్ ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ సాగర్, రాజేంద్రప్రసాద్ లు మాట్లాడుతూ ఆర్మూర్ లోనే మొదటిసారిగా ఎక్స్పో ప్రదర్శన నిర్వహించడం గర్వంగా ఉందని చెప్పారు.చిన్ననాటి నుండే విద్యార్థులకు ప్రతి విషయం పట్ల అవగాహన, పట్టు సాధించడం జరుగుతుందన్నారు.ఇ%శీ%జనీర్,డాక్టర్,టీచర్, లాయర్, ఫార్మర్ వేశాధారణలో విద్యార్థులు ఉండి, టాస్కులను ఆంగ్లంలో అనర్గళంగా చెప్పడం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలు అడగగా చాలా సంతోషం వ్యక్తం చేస్తూ పాఠశాల యాజమాన్యాన్ని అభినందనలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం,ప్రీ ప్రైమరీ టీచర్స్ అపూర్వ, అరుంధతి, సౌమ్య,జ్యోతి, నవనీత, మమత ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

## పట్టణ నాయి బ్రాహ్మణ నూతన కార్యవర్గం ఎన్నిక



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి27 (జనం సాక్షి)**
పట్టణ నాయి బ్రాహ్మణ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని గౌరవ అధ్యక్షులు జొన్నల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యక్షులుగా మంగళూరు సాయికుమార్, ఉపాధ్యక్షులుగా జొన్నల వేణు, క్యాషియర్ కడెం దేవరాజు, కార్యదర్శి దుబ్బాక మురళి, సంయుక్త కార్యదర్శి నవీన్, ముఖ్య సలహాదారులుగా మంగళారపు సుదర్శన్, జనపాల రామస్వామి తదితరులను ఎన్నుకున్నామన్నారు.

## ఏప్రిల్ 3 న ఎస్సీ,ఎస్టీ కమిషన్ జిల్లాకు రాక

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 27 (జనంసాక్షి)**
ఏప్రిల్ 3న రాజన్న సిరిసిల్ల జిల్లాకు రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ తో, ఐదుగురు సభ్యులు జిల్లాలో పర్యటించనున్నారు. చైర్మన్ బక్కి వెంకటయ్య,సభ్యులు కుస్రం నీలాదేవి,రాంబాబు నాయక్,కొంకటి లక్ష్మీనారాయణ,జిల్లా శంకర్, రేణికుంట ప్రవీణ్ లు వేములవాడకు రానున్నారు. 4 న ఉదయం శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుంటారు. ఉదయం 11 గంటలకు రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయానికి చేరుకుంటారు.జిల్లా ఉన్నతాధికారులతో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులు సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.

# మండలంలోని పలు గ్రామాల్లో పరిశీలించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా





**ముస్తాబాద్, మార్చి 27 (జనంసాక్షి):** మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా చూడాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ముస్తాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో కలెక్టర్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా చిప్పలపల్లి గ్రామంలో మిషన్ భగీరథ అధికారులతో కలిసి పరిశీలించారు. గ్రామంలో నీటి సరఫరా పై అధికారులను ఆరా తీశారు. డిమాండ్ ఎంత సరఫరా ఎంత అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముస్తాబాద్ మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూం ప్రాంతం, ఎస్సీ కాలనీ లో పర్యటించి, నీటి సరఫరా పై వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఈ వేసవిలో ఎక్కడా తాగు నీటి సమస్య రాకుండా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. దీనికి కావాల్సిన సామాగ్రిని సేకరించాలని, అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి.విద్యాలయం ఆవరణ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ముస్తాబాద్ మండలం నామాపూర్‌లోని మోడల్ స్కూల్‌లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు పరిశీలించారు. అనంతరం హాస్టల్ లో కిచెన్ గది, స్టోర్ రూమ్, సామాగ్రిని తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.వైద్య సేవలు ఎలా ఉన్నాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు ఎలా అందుతున్నాయని పలువురు పేషెంట్లను కలెక్టర్ ఆరా తీశారు. ముస్తాబాద్ మండలం పోత్గల్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఓపీ, సిబ్బంది రిజిస్టర్, ల్యాబ్, మందులు పంపిణీ చేసి గది, ఇన్ పేషెంట్ వార్డ్, వ్యాక్సిన్ గదిని పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రుల వైద్య సేవలపై అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. సర్కార్ ఆసుపత్రిల్లోనే ఎక్కువ సంఖ్యలో డెలివరీలు అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఇక్కడి పిహెచ్‌కి కావాల్సిన వైద్యులు, సిబ్బందిని త్వరలో నియమిస్తామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారులు జానకి, ప్రేమ్ కుమార్, రాము, ఎంపీడీవో బీరయ్య, డాక్టర్ గీతాంజలి పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టిసారించాలి

- డివిజన్ పంచాయతీ అధికారి సతీష్ కుమార్



**ముత్తారం మార్చి 27(జనంసాక్షి) :**ముత్తారం మండలంఓడేడ్ గ్రామంలో డిఎల్‌పివో సతీష్ కుమార్ గ్రామపంచాయతీ కార్యదర్శితో కలసి గురువారం రోజున గ్రామంలో తిరుగుతూ రోడ్లను, డ్రైనేజీల తోపాటు పరిసరాల పరిశీలంచారు. గ్రామంలో 100 శతం ఇంటి పన్ను వసూల్ చేయాలని కార్యదర్శికి సూచించారు.గ్రామంలో ప్రతి రోజు గ్రామాలలో పారిశుధ్య పనులతో పాటు చెత్త సేకరణ ఇంటి పన్ను వసూలుపై ప్రత్యేక శ్రద్ధవహించాలన్నారు.ప్రతి రోజు గ్రామ పంచాయతీ సిబ్బందిని సామాన్వయం చేస్తూ గ్రామాల అభివృదికి తొడ్పాడాలన్నారు. ఏవైనా సమస్యలు ఏర్పడితే ఎంపీడీఓ,ఎంపీఓ దృష్టికి తీసుకువచ్చి సమస్యను పరిష్కరానికి కృషి చేయాలన్నారు. విధుల పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన చర్యలు తప్పావని హెచ్చరించారు. నిర్ణీతగడువులోగా పన్ను వసూల్ పూర్తి చేయాలని సూచించారు. అనంతరం గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్, తోపాటు స్మశాన వాటికను, స్మశాన వాటిక, సెగ్రిగేషన్ షెడ్, పల్లె ప్రకృతి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు సీజనల్ వ్యాధులకు గురికానికుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని.వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని నీటి ఏద్దడి రాకుండా తాగునీరు సరఫరా పైన శ్రద్ధ చూపాలని అదేశించారు అంతేకాకుండా గ్రామంలోని ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారుల వద్దకు వెళ్లి రెగ్యులర్ చేసుకునే విధంగా అవగాహనా కల్పించాలని పేర్కొన్నారు.

# న్యాయవాదులకు రక్షణ లేదా

- ఖనిలో రెండవ రోజు నిరసన దీక్ష చేపట్టిన బార్ అసోసియేషన్



**గోదావరిఖని, (జనంసాక్షి) :** రంగారెడ్డి బార్ అసోసియేషన్ సభ్యుడు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఇజ్రాయిల్ ను చంపాపేట్ వద్ద దుండగులు దాడి చేసి కత్తితో పొడిచి కిరాతకంగా హత్య చేయడాన్ని రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు నిరసన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే న్యాయవాదులకు రక్షణ చట్టం ఏర్పాటుచేసి, అమలు చేయాలని సీనియర్ న్యాయవాది వేల్పుల మురళీధర్ యాదవ్ డిమాండ్ చేశారు. అందులో బాగాంగ 27నుండి 29వరకు మూడు రోజులు కోర్టు విధులను బహిష్కరించి, కోర్టు ముందర న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలు చేయాలని, ఏకగ్రీవంగా తీర్మానించారు. గురువారం దీక్షలో సీనియర్ న్యాయవాది వేల్పుల మురళీధర్ యాదవ్, సంజయ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీష్, శ్రీనివాస్, మనోహర్, జూపాక వెంకటేశ్వర్లు, ఉమర్ తదితరులు కూర్చున్నారు.

# గోదావరితీరంలో 'ప్రత్యేక మత్స్య అభివృద్ధి మండలి' ఏర్పాటు చేయాలి

- చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌ను పిట్టల రవీందర్



**గోదావరిఖని, (జనంసాక్షి) :** కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు నుండి శ్రీరామ్ సాగర్ వరకు సుమారు 175 కిలోమీటర్ల పొడవునా విస్తరించుకున్న గోదావరి నదిపై నిర్మితమైన ప్రాజెక్టుల పరివాహక ప్రాంతాన్ని అనుసంధానం చేస్తూ, నది గర్భంలో నిల్వ ఉన్న నీటి వనరులను (బ్యాక్ వాటర్స్) ఉపయోగించుకుని ఒక ప్రత్యేక "మత్స్య అభివృద్ధి మండలిగా ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ మాజీ చైర్మన్ పిట్టల రవీందర్ కోరారు. ఈ మేరకు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామిని గురువారం ఉదయం హైదరాబాద్ సోమాజీగూడాలోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. "మత్స్య అభివృద్ధి మండలి' ఏర్పాటు ఫలితంగా గోదావరినదికి ఇరువైపుల విస్తరించుకున్న చెన్నూరు, మంచిర్యాల, రామగుండం, పెద్దపెల్లి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఇప్పుడున్న వేలాదిమంది మత్స్యకారులతోపాటుగా అదనంగా సమారు మరో 35 వేలమందికి కొత్తగా ఉపాధి అవకాశాలు కలుగుతాయని పిట్టల రవీందర్ ఈ సందర్భంగా తెలిపారు.

## రాజీవ్ యువ వికాస పథకాన్ని

# సద్వినియోగం చేసుకోవాలి

- తెలంగాణ నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాస పథకం ఒక వరం
- కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్



**కరీంనగర్ బ్యూరో, మార్చి 27 (జనంసాక్షి) :** కరీంనగర్ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, నిరుద్యోగ యువతి, యువకులు రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గతంలో ఎన్నడూ కనీ విని ఎరుగని రీతిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని యువతీ యువకులందరికీ మేలు కలిగే విధంగా దాదాపు 6000 కోట్ల రూపాయలు కేటాయించి రాజీవ్ యువ వికాసం రూపొందించారని ఆయన తెలియజేశారు. గత టిఆర్ఎస్ పాలనలో ఎస్సీ, ఎస్టి సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి దళితులకు అన్యాయం చేశారని, అదేవిధంగా అన్ని కార్పొరేషన్లను నిర్వీర్యం చేశారని, కానీ కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగ యువతను ఆదుకోవాలనే సదుద్దేశంతో ఈ పథకాన్ని రూపొందించారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే మీసేవ కేంద్రాల ద్వారా ఈ పథకానికి దరఖాస్తులు తీసుకుంటున్నారని ఏప్రిల్ 5 చివరి తేదీ అని ఆయన తెలియజేశారు. 50 వేల నుండి 4 లక్షల వరకు రుణాలు ఇస్తారని స్కీమును బట్టి 60% నుండి 90% వరకు సబ్సిడీ ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ పథకం ద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 5 లక్షల మంది యువతకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఎస్సీ మాదిగ చీఫ్ లైజన్ ఆఫీసర్‌ను నియమించాలి

- సీఅండ్ఎండీ బలరాంకు మాదిగ ఉద్యోగుల వినతి



**యైటీంక్లయిన్ కాలనీ, మార్చి 27 (జనంసాక్షి) :** సింగరేణి సంస్థలో ఎస్సీ మాదిగ చీఫ్ లైజన్ ఆఫీసర్‌ను నియామించాలని సంస్థ సీఅండఎండీ ఎన్. బలరాంను మాదిగ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వినతి పత్రాన్ని అందజేసి మాట్లాడారు. గురువారం హైదరాబాదులోని సింగరేణి కార్యాలయంలో ఆయనను కలిసి మాదిగ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సింగరేణి వ్యాప్తంగా మాదిగ ఉద్యోగులకు కార్యక్రమాల సమీక్ష కొరకు కంపెనీ గృహ సదుపాయాన్ని సమకూర్చాలని కోరారు. సింగరేణిలో మిగతా ఎస్సీ,ఎస్టీ అసోసియేషన్లకు ఏ విధమైన రాజ్యాంగపరమైన గౌరవాన్ని సమకూరుస్తున్నారో అదే మాదిరిగా మాదిగ ఎంప్లాయిస్ అసోసియేషన్ కూడా కల్పించాలని, సింగరేణిలో తెలంగాణ రాష్ట్ర రాజ్యాంగ ఆమోదం మేరకు మాదిగ ఉద్యోగుల రూల్ ఆఫ్ రిజర్వేషన్ మిగతా మౌలిక సూత్రాల పరిశీల నిమిత్తం ఎస్సీ మాదిగ చీఫ్ లైజన్ ఆఫీసర్‌ను నియమించాలని కోరారు. అదే విధంగా మిగతా సింగరేణి క్షేత్రస్థాయిలో అన్ని ఏరియాలకు అధికారులను నియమిస్తూ సింగరేణి యజమాన్యం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ ఆమోదించిన తొమ్మిది శాతం మాదిగ ఉద్యోగుల ఉపసంఘాలకు అభివృద్ధి, ఉద్యోగ మాలిక సూత్రాలకు అనుగుణంగా మాదిగ ఉద్యోగుల రిప్రెండేషన్ పరిశీలించవలసినదిగా ఆమోదించవలసినదిగా కోరడం జరిగిందన్నారు. సింగరేణి అభివృద్ధి కొత్త గనుల సాధించుట కొరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసన వ్యవహారాల మంత్రి ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకపోగలమని సింగరేణి అభివృద్ధితోపాటు యువతకి ఐటీ రంగంలో అవకాశాలు పెంపొందించే విధంగా ముందుకు వెళ్లుతున్నామన్నారు. ఆనంతరం సీఅండ్ఎండీ సానుకూలంగా స్పందిస్తూ డైరెక్టర్ (పా) కు వినతి పత్రాన్ని పంపడం జరిగిందన్నారు.ఈ వినతి పత్రాన్ని అందించిన వారిలో మాదిగ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సోప్పదండి దుర్గాప్రసాద్, కురి రాజేశ్వరరావు, బొంకూరి మోహన్, గడ్డం శ్రావణ్ కుమార్, ఎంఎం కృష్ణ, ఎ.చంద్రమౌళి ఉన్నారు.

## సమాజంలో సేవా భావం

# పెంపొందించే అవకాశం ఉంది

- డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కిషన్ ఓజా




**గోదావరిఖని, (జనంసాక్షి) :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-2, 3 ల ఆధ్వర్యంలో 4వ రోజు ఎన్ఎస్ఎస్ క్యాంపులో భాగంగా ప్రహరీగోడ సరిచేయడం జరిగిందని కళాశాలప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓఝా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాల ద్వారా సమాజంలో సేవ భావాలను పెంపొందించే అవకాశం ఉందని, ఇంత మంచి కార్యానికి తమ పాఠశాలను ఎన్నుకోవడం , ఎన్నుకుని శుభ్రం చేయడం ఆనంద దాయకమని ప్రభుత్వ ప్రాథమిక మండల పరిషత్ పాఠశాల హెడ్ మాస్టర్ కొమ్ము సమ్మయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రోగ్రామ్ ఆఫీసర్ సాంబశివ రావు, యూనిట్-2 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. నరేష్, యూనిట్-3 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. కిరణ్మయి, డా. సురేష్, డా. రామ కృష్ణ, డా. సుబ్బారావు , శ్రీనివాస్ పూదరి మరియు ఇతర అధ్యాపక అద్యాపకేతరులు పాల్గొని విజయ వంతం చేశారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారిగా ఆడెపు శంకర్

◆ రాష్ట్ర నాయకులుగా గూడూరు వైకుంఠం ఎన్నిక

**రామగుండం, (జనంసాక్షి) :** పోరాటాల ద్వారానే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను పెంచుకుందాం. ఈ సందర్భంగా మూడవ రాష్ట్ర మహాసభలో ఎన్నికైన ఆడేపు శంకర్ గూడూరు వైకుంఠం మాట్లాడుతూ రాష్ట్ర కమిటీకి విప్లవ అభినందనలు తెలియజేయడం జరిగింది మా వంతు కార్మిక పక్షాన నిరంతరం పోరాడుతామని తెలిపారు ఇంకా ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రగతిశీల భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం (దేశ వ్యాప్తంగా సుమారు 25 కోట్ల మంది భవననిర్మాణ కార్మికులు పనిచేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 30 లక్షల మంది కార్డు హోల్డర్స్ ఉన్నారు. వీరి ద్వారా ప్రభుత్వాలకి కోట్లాది రూపాయలు సంక్షేమ బోర్డుల్లో నిధులు జమైన తిరిగి కార్మిక వర్గం కోసం ఖర్చు పెట్టడంలో ప్రభుత్వం విఫలమైనాయి అని అన్నారు. నిత్యం ప్రభుత్వాలు ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి పండే వరకు ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తామని రాజకీయ నాయకులు ఆచరణలో కష్టపడే భవన నిర్మాణాల కార్మికుల బాగోగులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. సంక్షేమ బోర్డులో నిజమైన కార్మిక సంఘాలకే ప్రాతినిధ్యం లేకపోవడం బోర్డు వైఫల్యానికి, ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. సంక్షేమ పథకాలు ఇప్పుడు అమలైతున్నవి అరవొకరంగా ఉన్న అవి కూడా కార్మిక వర్గానికి అందించడంలో లేబర్ అధికారుల లక్ష్యం నిండుగా ఉన్నదన్నారు. కార్డ్ పొందే విధంగా విధానంలో, సంక్షేమ పథకాలు లబ్ధి పొందే విషయంలో సరళమైన పద్ధతుల్లో ఆన్లైన్ విధానాల్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న సంక్షేమ ఫైల్స్( క్లెయిమ్స్) అన్నిటిని వెంటనే క్లియర్ చేసి డబ్బులు వర్కర్లకు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో అందమైన భవనాలు నిర్మిస్తున్న భవనిర్మాణ కార్మికుల బతుకులులో చీకటి నిండిందన్నారు . పూటకి 47 రూపాయలు కూడా ఖర్చు చేయని ప్రజలు దేశంలో 100 కోట్లు ఉంటే ఈ దేశం ఎలా అభివృద్ధి చెందినట్టుగా అని ప్రశ్నించారు. ఆదోని, అంబానీలు గంటకి కోట్లు సంపాదిస్తున్న వాళ్ళ ఆస్తి రోజురోజుకీ కోట్లాదిగా పెరుగుతున్న వైనం ఒకవైపు మరోవైపు పేదలు కార్మికుల బతుకులు రోజురోజుకు క్షీణిస్తున్న పట్టించుకోని పాలకవర్గం మరోవైపు ఉందన్నారు. బీజేపీనా కాంగ్రెస్ అయినా బిఆర్ఐ సేన పెట్టుబడుదారుల ధనవంతుల కోసం పనిచేసే పాలకవర్గ పార్టీలకు నీతిని అర్థం చేసుకొని కార్మిక వర్గం సమరశీలంగా తమ హక్కుల కోసం చట్టాలు అమలు కోసం నిరంతరం పోరాటాలకు సిద్ధంగా ఉండాలి ప్రభుత్వం 2022 కోట్ల రూపాయల సంక్షేమ బోర్డులో ఉన్న నిధులను ఇతర పథకాలకు, ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు మల్లించడం కోసం కుట్ర పన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి ఉన్న చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్స్ గా తీసుకొచ్చి కార్మికుల ప్రయోజనాలు నెరవేర్చకుండా పెట్టుబడిదారుల, ధనికుల ప్రయోజనాలే ప్రధానంగా ఉందన్నారు. భవననిర్మాణ కార్మికులు కనీస పెన్షన్ 6000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు సంక్షేమ పథకాల పెంపు కోసం నిరంతరం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

# 29న జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సభ్యుల పర్యటన

**గోదావరిఖని, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ కమిషన్ ఈనెల 29న పెద్దపెల్లి జిల్లాలో పర్యటించనుంది, ప్రభుత్వ అధికారులు,వివిధ పరిశ్రమల అధికారులతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సభ్యులు సమీక్ష సమావేశాన్ని నిర్వహించనున్నారు, ఎస్సీ ఎస్టీలకు సంక్షేమ పథకాలు ఎస్సీ ఎస్టీలు ఉద్యోగులు వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించే దిశగా ఈనెల29న, పెద్దపల్లి జిల్లా కేంద్రానికి రానున్నారు మధ్యాహ్నం మూడు గంటలకు జిల్లా కేంద్రం కు వచ్చే అవకాశం ఉంది తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య రాష్ట్ర కమిషన్ సభ్యులు, కొంకటి లక్ష్మీనారాయణ,రేణిగుంట్ల ప్రవీణ్ శ్రీమతి కుసురం నీలాదేవి రాంబాబు నాయక్ జిల్లా శంకర్,తో పాటు డైరెక్టర్ ఉన్నత అధికారులు, పర్యటిస్తున్నారు.ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు ప్రజలు మహిళలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తెలుసుకునే అవకాశం ఉంది, జిల్లాలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్న ఎస్సీ ఎస్టీలు ఈ సమీక్షా సమావేశంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సభ్యుల దృష్టికి తీసుకు వెళ్తే సమీక్ష సమావేశంలో పరిష్కారం అయ్యే అవకాశం ఉంది, ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో ఎలాంటి పురోగతి లేనివారు, భూ సమస్య, రుణాల సమస్య ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్కు సభ్యుల దృష్టికి తీసుకువెళ్తే సమీక్ష సమావేశంలో చర్చించే అవకాశం ఉంది,ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా పెద్దపల్లి జిల్లాలోని ఎస్సీ ఎస్టీ దళిత అంబేద్కర్ యువజన సంఘాలను కోరుతున్నాం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, పెద్దపల్లి (గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ) బొంకూరి మధు,యాసర్ల రాజకుమార్ (తిమోతి),భూక్య సాయిరాం నాయక్, సూర వెంకటేశం తెలిపారు.

# నేడు హనుమానగర్లో ఉచిత వైద్య శిభిరం



**యైటీంక్లయిన్ కాలనీ, మార్చి 27 (జనంసాక్షి) :** నేడు పట్టణములోని హనుమానగర్ జనతా గ్యారేజ్నందు ఉచితంగా గుండెకు సంబంధించి వ్యాధి చిక్సిత శిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు మాజీ కార్పోరేటర్ కోండ్ర మాధవీస్టాలీన్గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే కరీంనగర్లోని మెడికోవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో గుండెకు సంబంధిత వ్యాధులకు ఉచితంగా ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇటీవల కాలంలో చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా గుండెపోటుతో అనేక మంది మరణిస్తున్నారని తెలిపారు. కాబట్టి పరిసర గ్రామ ప్రజలు హాజరై ఉచిత గుండె వ్యాధి చికిత్స శిభిరాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఇతర వివరాలకు సెల్ నెంబర్ 9701650555లో సంప్రదించాలని ఆయన కోరారు.

# సంఘ సభ్యుల సమిష్టి సహకారంతోనే అభివృద్ధి

◆ చైర్మన్ గుణపాటి బ్రహ్మారెడ్డి



**బోధన్, మార్చి 27 (జనంసాక్షి) :** సాలంపాడ్ సహకార సంఘం పరిధిలోని సంఘం సభ్యుల సమిష్టి సహకారంతోనే అభివృద్ధి సాధ్యమైందని, రైతుల సమస్యల పరిష్కారంలో తాను ఎల్లప్పుడూ ముందుంటానని చైర్మన్ గుణపాటి బ్రహ్మారెడ్డి స్పష్టం చేశారు. గురువారం సాలూర మండలం సాలంపాడు క్యాంపు సహకార సంఘం మహాజన సభ అధ్యక్షులు గుణపాటి బ్రహ్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలవకుండా అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, నూతన భవనాన్ని నిర్మించుకోవడంతోపాటు కార్యకలాపాలను సైతం నిర్వహిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. మిగులు బడ్జెట్ ను గౌరవ సభ్యుల సమిష్టి నిర్ణయం మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. రైతులు పండించిన వరి ధాన్యం సీరియల్ విషయంలో ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని ఇందులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కాగా నూతన గోదాము వద్ద బోర్ వేయించాలని, రైతులకు వరికి బోనస్ అందించాలని, 12 శాతం డివిడెంట్ ఇవ్వాలని, రుణమాఫీ ప్రతి ఒక్కరికి వర్తింపజేయాలని తీర్మానం చేసి ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గుణపాటీ బ్రహ్మారెడ్డితో పాటు ఇన్చార్జి సహకార సంఘం కార్యదర్శి కార్ల శ్రీనివాస్, వైస్ చైర్మన్ పెద్ద బీరయ్య, మెంబర్లు, రైతులు, సిబ్బంది పి గణేష్, సి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# సీజ్ చేసిన ఇసుక వేలం పాట



**నిజంసాగర్, మార్చి 27 (జనంసాక్షి) :** మండలంలో ఇటీవల ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ట్రాక్టర్లలో తరలిస్తున్న ఇసుకను వేలంపాట నిర్వహించినట్ల ఆర్ ఐ సాయి బాబా తెలిపారు. గురువారం నాడు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఇసుకను వేలంపాట నిర్వహించగా మూడు ట్రాక్టర్లకు 5100 రూపాయలకు కొనుగోలుదారుడు వేలంపాటలు దక్కించుకున్నట్లు తెలిపారు. మండలంలో ఏ గ్రామంలోనైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం దుద్దిల్ల శ్రీనుబాబు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి కమాన్ పూర్ మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన " జై బాపు, జై భీమ్, జై సంవిధన్ అభియాన్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ జంగ రాఘవ రెడ్డి, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ పై అమిత్ షా అహంకార పూరిత వ్యాఖ్యలు క్షమించరానివి అని అన్నారు. కేంద్రంలోని అమిత్ షా, బీజేపీ ప్రభుత్వం, ఆర్ఎస్ ఎస్ రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాతలను అవమానిస్తోందని ఆరోపించారు. బీజేపీ రాజ్యాంగ మార్పు కుట్ర ప్రజలకు తెలియజేయాలి. మహాత్మా గాంధీ, అంబేద్కర్, రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి.రాజ్యాంగ రక్షణే మా ప్రధాన లక్ష్యం. రాజ్యాంగం, అంబేద్కర్ పై జరుగుతున్న కుట్రలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామ గ్రామానికి తిరిగి ప్రజలకు తెలియచేయలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, కమాన్ పూర్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు రైతులకు నీరందించాలి- పోలాడి రామారావు



**హుజూరాబాద్, మార్చి 27 (జనంసాక్షి) :** వేసవి కాలం దృష్ట్యా ఎండలు తీవ్రంగా కొడుతుండటంతో చివరి దశకు వచ్చిన పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని, ప్రభుత్వం చివరి ఆయకట్టు పొలాలకు సాగునీరు అందించి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ నాయకుడు పోలాడి రామారావు కోరారు. గురువారం ఆయన హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, వీణవంక మండలాల పరిధిలోని కాకతీయ కాలువ డిబిఎం-4 నుంచి డిబిఎం-9 వరకు ఉపకాలువల వెంట రైతులతో తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. కాలువల వెంట అధికారుల పర్యవేక్షణ సరిగా లేకపోవడంతో చాలా మంది రైతుల పొలాలకు నీరందక పొట్ట దశలో ఉన్న పైరు ఎండి పోతుందని రైతులు ఆవేదన చెందుతున్నారని రామారావు విచారం వ్యక్తం చేశారు. వీణవంక నుంచి జమ్మికుంట వరకు గల చివరి ఆయకట్టు రైతాంగానికి నీరందక రైతులు దిగాలు చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే కాలువల వెంట నిరంతర పర్యవేక్షణ చేయాలని, ఇందుకు ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని రామారావు డిమాండ్ చేశారు. దేశానికి అన్నం పెట్టే అన్నదాతల పరిస్థితులను ప్రభుత్వం అర్థం చేసుకొని మరో 3 వారాల పాటు రైతాంగానికి నీళ్లందించి పంటలను కాపాడాలని పోలాడి రామారా వు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు రైతులు పాల్గొన్నారు.

# వినాయక్ నగర్ కాలనీలో గల సమస్యలు పరిష్కరించాలి

◆ మున్సిపల్ కమిషనర్కు వినతి ఇచ్చిన వినాయక నగర్ కాలనీ ప్రజలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 27 (జనంసాక్షి):** వినాయక్ నగర్ కాలనీలో గల సమస్యలపై ప్రధా నంగా నీటి సమస్య ,డ్రైనేజీ, రోడ్లు మొదలగు సమస్యలపై గురువారం కామారెడ్డి మున్సిపల్ కమిషనర్కు ఆ కాలనీ ప్రజలు వినతి పత్రం అందజేశారు.ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ స్పందిస్తూ ఈ వేసవికాలంలో నీటి సమస్య రాకుండా చూసుకుంటామని, తగినన్ని వాటర్ ట్యాంకర్లని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మిగతా సమస్యలపై నిధులు వచ్చాక ఒక్కొక్క సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు కాలనీవాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు చింతల లింగం, కోశాధికారి డాక్టర్ సునీల్ కుమార్, డాక్టర్ రవీందర్, విజ య్ రెడ్డి, వెంకటేశం, శ్రీనివాస్ రెడ్డి, డి.రాజు, రిపోర్టర్ సంజీవ్, నర్సయ్యా, ప్రవీణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కిడ్స్ పాఠశాలలో ఘనంగా ఇంగ్లీష్ ఫేయిర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 27 (జనంసాక్షి) :** ఇంగ్లీష్ ఫెయిర్ విద్యార్థుల్లో ఉత్సాహాన్ని పెంపొందించింది. ఆర్కిడ్స్ ఉన్నత పాఠశాల నందు ఇంగ్లీష్ ఫెయిర్ గురువారం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం విద్యార్థులకు ఆంగ్ల భాషా నైపుణ్యాలను మెరుగుపరచడానికి ఒక ఉత్తేజకరమైన వేదికను అందించింది. విద్యార్థులు వివిధ ఆసక్తికరమైన కార్యకలాపాల ద్వారా తమ సృజనాత్మకతను, భాషా సామర్థ్యాలను ప్రదర్శించారు. విద్యార్థులు నాటకాలు, స్క్రిప్టెడ్ ప్లేస్, స్కై డ్రాప్, ఫోనేటిక్ సౌండ్స్ డెమోన్‌స్ట్రేషన్ లతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అలాగే ట్రాఫిక్ రూల్స్, వృత్తులు, రైల్వే స్టేషన్ కమ్యూనికేషన్, గ్రీన్ లీఫ్ మార్కెట్, ఫ్రెష్ ఫ్రూట్ మార్కెట్ వంటి నిజజీవిత సంభాషణల ద్వారా భాషను వినూత్నంగా అభ్యసించారు. జంతువులు మరియు వాటి పిల్లల మాదిరిగా నటించడం విద్యార్థులకు వినోదాత్మకంగా మారింది. ఇంగ్లీష్ సంభాషణలకు సంబంధించి ఫుడ్ ఫెస్ట్ నిర్వహించబడింది, ఇందులో విద్యార్థులు ఆహార పదజాలాన్ని, భిన్న సంస్కృతుల గురించి నేర్చుకునే అవకాశాన్ని పొందారు. సుమారు 500 మంది తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని సందర్శించి, పాఠశాల తలపెట్టిన వినూత్న ప్రయత్నాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మరియు ఛైర్మన్ సిహెచ్. గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఇంగ్లీష్ ఫెయిర్ ప్రధాన ఉద్దేశ్యం విద్యార్థుల ఆంగ్ల



కమ్యూనికేషన్ నైపుణ్యాలను, సమర్థమైన ప్రజాసంభాషణ సామర్థ్యాలను అభివృద్ధి చేయడమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ ఆర్కె గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూట్ సిఈఓ డా. ముస్కు జైపాల్ రెడ్డి, డైరెక్టర్ మర్రి సదాశివ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ మర్రి భూలక్ష్మి, అకాడమిక్ ఇంచార్జి వసంత మరియు అధ్యాపక బృందం చురుకుగా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్దఎత్తున హాజరై భాషా అభ్యాసాన్ని ఆనందదాయకంగా మార్చే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని నిరూపించింది. ఈ ఇంగ్లీష్ ఫెయిర్‌ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పాఠశాల యాజమాన్యం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తోంది.

# మహాత్మాగాంధీ అంబేద్కర్ తోపాటు రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం

- కాంగ్రేస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ జంగా రాఘవరెడ్డి, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ కాంగ్రెస్ యువ నాయకుడు దుద్దిళ్ళ శీను బాబు




**ముత్తారం, మార్చి 27(జనంసాక్షి) :** రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు నాయకత్వంలో గురువారం రోజున ముత్తారం మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ మంథని నియోజకవర్గ కో-ఆర్డినేటర్ జంగ రాఘవ రెడ్డి, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు దుద్దిళ్ళ శ్రీను బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మహాత్మాగాంధీ, డాక్టర్ అంబేద్కర్ తోపాటు రాజ్యాంగాన్ని గౌరవించుకుందమని అన్నారు. జై బాపు జై భీమ్, జై సంవిదాన్ అనే మూడు సూత్రాల మీద దేశం మొత్తంగా కార్యక్రమలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కేంద్రంలోని అమిత్‌షా బీజేపీ ప్రభుత్వం, రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాతలను అవమానిస్తోందని ఆరోపించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారని. వారి ఆదేశాల అనుసారం నాయకులు కార్యకర్తలు, యువ నాయకులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాహుల్ గాంధీ పాదయాత్రతో ప్రజలకు బీజేపీ కుట్ర రాజకీయాల గురించి వివరించాలని నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు యాదగిరి రావు, మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్రావు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు గోవిందుల పద్మ, బీసీ సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమార్ స్వామి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ఎస్ఎస్ఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, మాజీ సర్పంచ్ తూటి రజిత రఫీ, నాయకులు దుండే రాజేందర్, బక్కతట్ల కుమార్, జంగా మోహన్ రెడ్డి, దాసరి చంద్రమౌళి, అకోజు అశోక్ చారి, గడ్డం శశి కుమార్, కొల విజయ్, చొప్పరి సంపత్, బోల్నేని బుచ్చం రావు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు చేయండి

- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్
- సీఎంను కోరిన రామగుండం ఎమ్మెల్యే
- అసెంబ్లీ చివరి రోజు ఎమ్మెల్యే ప్రస్తావన



**గోదావరిఖని, (జనంసాక్షి) :** అసెంబ్లీ సమావేశాల చివరి రోజు రామగుండం శాసనసభ్యులు శ్రీ రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పారిశ్రామిక ప్రాంతంలో విద్యుత్ పరిశ్రమ ఏర్పాటు గురించి ప్రస్తావించారు. ఎప్పుడో నిజాం కాలంలో ఉన్న సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సారథ్యంలో 62 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్‌ను రామగుండంలో నిర్మించిందన్నారు. గత ప్రభుత్వం హయాంలో 1x800 విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం అది కాకుండా యాదాద్రికి తరలించడం విడ్డూరంగా ఉందన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభం నుంచే రామగుండంలో 1ఐ800 విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఇదే క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు సూచనలతో విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు నిర్మిస్తామని ఎనౌన్స్ చేశారన్నారు. అయితే నేరుగా రామగుండంకు వచ్చినప్పుడు కూడా 8 x100 త్వరితగతిన పూర్తి చేస్తామని చెప్పారని గుర్తు చేశారు. వెంటనే ప్లాంట్ ఏర్పాటుకు తగిన సన్నాహాలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఇచ్చిన మాట ప్రకారం విద్యుత్ శాఖ లో పనిచేస్తున్న ఆర్టిజన్స్ ను రెగ్యులర్ చేయాలని కోరారు.

## చొప్పదండి న్యూస్ నెంబర్ బీవన్

- నవోదయలో మాక్ పార్లమెంట్



**చొప్పదండి ,మార్చి 27 (జనంసాక్షి):** చొప్పదండి పి ఎం శ్రీ స్కూల్ జవహర్ నవోదయ విద్యాలయ లో మాక్ పార్లమెంట్ బాల్ సంసాద్ కార్యక్రమంను విద్యాలయ 9వ తరగతి విద్యార్థులచే నిర్వహించారు. పార్లమెంట్ సమావేశాల మాదిరిగా నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు స్పీకర్ పార్లమెంట్ సభ్యులుగా పాత్ర పోషించి పార్లమెంటు సమావేశాల లో ప్రస్తావించే అంశాల ను విద్యార్థులు అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ లుగా ఉండి ప్రజా సమస్యలపై చర్చించిన విధానం అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమానికి హాజరైన తహసిల్దార్ నవీన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మాక్ పార్లమెంట్ను చాలా చక్కగా నిర్వహించారని పార్లమెంట్ సమా వేశాలను నిజంగా వీక్షించినట్టు అనిపించిందని విద్యార్థులందరూ చక్కగా వారి వారి పాత్రలను సరిగా నిర్వహించారని విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బ్రహ్మానంద రెడ్డి ,టిఎంకె రాయుడు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పరిశీలన



**నిజంసాగర్ మార్చి 27 (జనంసాక్షి) :** నిజంసాగర్ మండలంలోని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన సుల్తాన్ నగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని గురువారం నాడు ఎంపీడీవో గంగాధర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణంలో వున్న గృహాలకు మార్కౌట్ చేయడం జరిగిందని అన్నారు నిర్మాణంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పలు సూచనలు చేశారు. అనంతరం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండలంలో ఆయా గ్రామాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బిక్షపతి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ తాగునీరు శ్రేష్టమైనవి



**శంకరపట్నం మార్చి 27 (జనంసాక్షి) :** ప్రభుత్వము మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేసే తాగునీరు ఎంతో శ్రేష్టమైందని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ పెర్కొన్నారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారము వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి హాజరైన డిపిఓ జగదీశ్వర్ మాట్లాడుతూ.. వేసవికాలంలో తాగునీటి సరఫరా పైన, మండల స్థాయి అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది. ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గ్రామాల్లో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు ప్రణాళికను సిద్ధం చేసుకుని నీటి సరఫరా చేయాలన్నారు. ప్రభుత్వము మిషన్ భగీరథ పథకం ద్వారా అందించే తాగునీరు ఎంతో శ్రేష్టమైందని ప్రజలకు అవగాహన కల్పించి శ్రేష్టమైన తాగునీరు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో డి.ఎల్.పి.ఓ పాత శ్రీనివాస్, డిఈ వసియోద్దిన్, మిషన్ భగీరథ ఈఈ అంజన్ రావు, ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల పరిరక్షణ కమిటీ సమావేశం



**శంకరపట్నం, మార్చి 27 (జనంసాక్షి) :** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం ఎంపీడీవో కార్యాలయంలో బాలల పరిరక్షణ కమిటీ మండల స్థాయి సమావేశం ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బాలబాలికల పరిరక్షణకు గల చట్టాలు, బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు తదితర అంశాల గూర్చి అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలకు బాల బాలికల పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ఏదేని పరిస్థితుల్లో బిక్షాటన, బాల కార్మిక వ్యవస్థ, లైంగిక వేధింపులు, ఇల్లు లేని బాల బాలికలు ఎవరైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కమిటీ జిల్లా సిబ్బంది శాంత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శ్రీమతి ఏఎస్ఐ సుధాకర్ మండల వైద్యాధికారి గొట్టే శ్రావణ్, ఏఎల్ఓ చందన, ఐసిడిఎస్ సూపర్వైజర్లు అరుణ, పద్మ, డీసీపీయూ సిబ్బంది శాంత, రమేష్, ఏటీఎం సుధాకర్, హెల్ప్ లైన్ కేసు వర్కర్ సాయి కిరణ్, అంగన్వాడీ టీచర్లు సుమలత, కమల, సోనీ, కేజీబీవీ ఎస్ హెచ్ ఓ మాధవి, మోడల్ స్కూల్ పాఠశాల టీచర్లు, పాస్టర్ సామ్యూల్, పురోహితుడు నాగరాజు పాల్గొన్నారు.

# గడప క్రిష్ణమూర్తిని పరామర్శించిన శ్రీను బాబు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు గడప క్రిష్ణ మూర్తి వాళ్ళ అక్కయ్య గడప రాజేశ్వరి ఇటీవల అనారోగ్యంతో మరణించగా గడప కృష్ణమూర్తిని గురువారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పరామర్శించారు. ఇందులో భాగంగా రాజేశ్వరి చిత్రపటం వద్ద శ్రీను బాబు పూలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట మంథని డివిజన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ సయ్యద్ అన్వర్, మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రెబల్ రాజ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు ఇనుగంటి రామారావు, ఫీట్ల గోపాల్, అంబీరు శ్రీనివాస్, కిషన్ రెడ్డి, అబ్దుల్ రఫిక్, కోలా నర్సాగౌడ్, బోనాల సత్యం, ఇనుగంటి శ్రావణ్ తదితరులు ఉన్నారు.

# రాజ్యాంగాన్ని పరిరక్షించడం మనందరి బాధ్యత

◆ **రాష్ట్ర ప్రతినిధి ఆవేజ్**



**రుద్రంగి, మార్చి 27 (జనంసాక్షి) :** మండల కేంద్రంలో ఆర్యవైశ్య ఫంక్షన్ హాల్‌లో మండల అధ్యక్షుడు ధూమ్ జలపతి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలకల తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర ప్రతి నిధి అవేజ్ హాజరై మాట్లాడుతూ. ఏఐసిసి పిసిసి పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర మంతట జై బాబు జై భీమ్ జై సంవిధాన్ లో భాగంగా మండల కేంద్రం నుండి ప్రతి గ్రామంలో పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. పార్లమెంటులో అమిత్ షా చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగాన్ని కించపరిచే విధంగా ఉన్నాయని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే బాధ్యత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై ఉందని అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన జోడయాత్ర విధంగా మండల కేంద్రం నుండి కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకుని మండల కార్యవర్గ సభ్యులు ఎస్సీ కార్యవర్గ సభ్యులు ఎస్సీ కార్యవర్గ సభ్యులు యూత్ కార్యవర్గ సభ్యులు అన్ని సంఘాల సభ్యులతో డీజే చప్పుల మధ్య పాదయాత్ర నిర్వహించి గ్రామ కూడిలో సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని రాజ్యాంగాన్ని పరిరక్షించే విధంగా ప్రతిజ్ఞ చేపట్టాలని ,అనంతరం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో చేపట్టిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించుకుంటూ పాదయాత్ర నిర్వహించాలని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలందరూ ప్రభుత్వానికి మద్దతు తెలిపే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం రాజ్యాంగాన్ని పరిరక్షణకై ప్రతిజ్ఞ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ బాలరాజు, డిసిసి కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, తర్రే లింగం, దేవస్థాన చైర్మన్ కొమురెశంకర్, ఎర్రం నరసయ్య, కే సి రెడ్డి నర్సిరెడ్డి, ఎర్రం రాయలింగం, పల్లి గంగాధర్, స్వర్గం పరందాములు. అంబటి శ్రీకాంత్, చేలుకల గంగాధర్, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వింతవ్యాధితో శూనకం మృతి



**ముత్తారం, మార్చి 27(జనంసాక్షి) :** ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో శునకాల బెడద తీవ్రమైందని,తరచూ శూనకాలు వింత వ్యాధితో గ్రామంలో తిరగడమే కాకుండా ఆ వ్యాధితో మరణించడంతో గ్రామ ప్రజలు భయందోళనకు గురవుతున్నారు. గ్రామం గురువారం రోజున శునాక మృతి చెందినట్లు స్థానికంగా చర్చనీయాంశం అయింది.అధికారులు మాత్రం శునకాలకు ఏ వ్యాధి సోకి మృతి చెందుతున్నాయో చెప్పడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి గ్రామంలో వింత వ్యాధితో తిరుగుతున్న శూనకాలను తరలించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## గంజాయి పట్టువేత గుడుంబా సారా సీజ్



**గాంధారి, మార్చి 27 (జనంసాక్షి) :** మండలంలో గల జెమినీ తండాలో 10 గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. మరియూ ముద్దాయి దారావత్ హనుమాను కోర్ట్‌లో హాజరు పరచి రిమాండ్ కి తరలించడం జరిగింది. అదే విదంగా జెమిని తండా లో 2 లీటర్స్ సారా ని సీజ్ చేసి బెల్లం పానకం ని ద్వాంసం చేయడం జరిగిందని, పి.స్వప్న ఎన్ఫోర్స్మెంట్ సీఐ, నిజామాబాద్, ఎస్ఐ, ఎస్ హెచ్ ఎస్ ఓ కే జగన్ మోహన్ ఎల్లారెడ్డి సిబ్బంది కానిస్టేబుల్ లు రవీందర్ రెడ్డి, రజిత, స్రవంతి, లావణ్య, పెంటయ్యా కలిసి సంయుక్తంగా నిర్వహించిన దాడులలో అబ్కారి సీఐ, ఎల్లారెడ్డి షాకీర్ అహ్మద్ తెలపడం జరిగింది.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరంలి




**కథలాపూర్, మార్చి 27,(జనంసాక్షి) :** కథలాపూర్ మండలంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం సిరికొండ గ్రామంలో నిర్వహించడం జరిగింది, రేకుర్తి కంటి హాస్పిటల్ వారి సహకారంతో సుమారు 120 మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇందులో ఆపరేషన్ అవసరమైన వారు 50 మందిని రేకుర్తిఐ హాస్పిటల్‌కు పంపించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో రేకుర్తి కంటి డాక్టరు ప్రభాకర్, మరియు లయన్స్ క్లబ్ అధ్యక్షులు పిడుగు సంజీవరెడ్డి,సెక్రెటరీ ఎల్లాల ప్రతాపరెడ్డి, క్యాషియర్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి,మరియు లయన్స్ క్లబ్ సభ్యులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి. అల్లె పరమేశ్వర్,ప్రతాప్ రెడ్డి సతీష్ ,జనార్దన్ రెడ్డి, కిషన్ రెడ్డి,ముదం రవి, ఆర్ఎంపీ డాక్టర్లు,రాజ శేఖర్ మరియు మక్దూమ్ పాషా పాల్గొన్నారు.

## సొసైటీలో కొనసాగిన మహాజన సభ

◆ **త్వరగా జొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి**



**పెద్ద, కొడప్గల్ మార్చి 27 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ కే. హన్మంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం 2024-2025 అర్ధ వార్షిక మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్రటరీ బొందిలి సందీప్ కుమార్ అర్ధ వార్షిక నివేదికను (మూలధనం, నగదు బ్యాంకు నిల్వలు, స్థిర ఆస్తులు, ఆదాయ వ్యయాలు,.. మొదలగునవి) సభాముఖంగా చదివి వినిపించారు. తదనంతరం వానాకాలం (2024-25) సోయాబీన్ కొనుగోలు వివరాలు తెలుపుతూ 760 మంది రైతుల నుంచి 24,218 బస్తాలు సోయాబీన్ కొనుగోలు చేసి 5,93,09,882 రూపాయలు రైతుల ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. వానాకాలం (2024-25) వరి ధాన్యం కొనుగోలు వివరాలు తెలుపుతూ సొసైటీ పరిధిలోని తొమ్మిది గ్రామాలలో 14 పిపిసి సెంటర్లు ఏర్పాటు చేసి 2,280 మంది రైతుల నుంచి 3,29,958 బస్తాల ధాన్యం కొనుగోలు చేసినట్లు, 30,62,10,304 రూపాయలు రైతుల ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. దీర్ఘ కాలిక రుణాలు తీసుకున్నా రైతులు రుణాలను ఏకకాలంలో చెల్లిస్తే అపరాధ రుసుము 100 %, చక్రవడ్డీ 40 % పొందుతారని, భవిష్యత్తులో మళ్లీ వన్ టైం సెటిల్మెంట్ వచ్చే అవకాశం లేదని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం తొందరగా జొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి, ఒక్క ఎకరాకు సుమారు 20 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కే. హన్మంత్ రెడ్డి, డైరెక్టర్లు, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి న్యూస్ నెంబర్ బీవన్

**చొప్పదండి ,మార్చి 27 (జనంసాక్షి):** చొప్పదండి పి ఎం శ్రీ స్కూల్ జవహర్ నవోదయ విద్యాలయలో మాక్ పార్లమెంట్ బాల్ సంసాద్ కార్యక్రమం ను విద్యాలయ 9వ తరగతి విద్యార్థులచే నిర్వహించారు. పార్లమెంట్ సమావేశాల మాదిరిగా నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు స్పీకర్ పార్లమెంట్ సభ్యులుగా పాత్ర పోషించి పార్లమెంటు సమావేశాలలో ప్రస్తావించే అంశాలను విద్యార్థులు అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ లుగా ఉండి ప్రజా సమస్యలపై చర్చించిన విధానం అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమానికి హాజరైన తహసిల్దార్ నవీన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మాక్ పార్లమెంట్ను చాలా చక్కగా నిర్వహించారని మరియు పార్లమెంట్ సమావేశాలను నిజంగా వీక్షించినట్టు అనిపించిందని విద్యార్థులందరూ చక్కగా వారి వారి పాత్రలను సరిగా నిర్వహించారని విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బ్రహ్మానంద రెడ్డి ,టిఎంకె రాయుడు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చదివిన పాఠశాలకు కంప్యూటర్ టేబుల్‌ల వితరణ



**ముస్తాబాద్ మార్చి 27 (జనంసాక్షి):** పుట్టిన ఊరిలో చదువుకున్న పాఠశాలకు ఏదైనా చేయాల నే తపన సేవాగుణంతో కంప్యూటర్ టేబుల్స్ వితరణ చేశారు.వివరాల్లోకి వెళ్తే రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన జూకూరి శ్రీనివాస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించి మంచి స్థాయిలో స్థిరపడ్డారు. చాలాకాలం తర్వాత వచ్చిన టి ఫైబర్ ప్రాజెక్ట్ స్టేట్ హెడ్ శ్రీనివాస్ ఈ మధ్యన,వారి సోదరుడు జూకూరి శ్రీధర్‌తో ప్రభుత్వ పాఠశాలకు వచ్చిన సందర్భంలో విద్యార్థులు క్రింద కూర్చొని కంప్యూటర్ నేర్చుకుంటున్న విషయాన్ని గ్రహించి,సహృదయంతో తను చదివిన పాఠశాలకు దాదాపు 20 వేల విలువైన 10 కంప్యూటర్ టేబుళ్లను వితరణ చేయడం జరిగింది. బాగా చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విలువలతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నతంగా ఎదగాలని విద్యార్థులకు శ్రీనివాస్ ఈ సందర్భంగాసూచించారు.విద్యార్థుల పరిస్థితిని స్వయంగా పరిశీలించి, అవసరాన్ని గుర్తించి కంప్యూటర్ టేబుళ్ళను వితరణ చేసిన జూకూరి శ్రీనివాస్‌కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురభి రాధా కిషన్ రావు ఉపాధ్యాయ బృందం ధన్యవాదాలు తెలియజేశారు, కంప్యూటర్లు నేర్చుకోవడానికి వసతులు చేకూర్చడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## మోడల్ పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్



**రామగుండం, (జనంసాక్షి) :** అంతర్గాం మండలంలోని లింగాపూర్ లోని మోడల్ పాఠశాలలో గురువారం ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా హర్యాణ రాష్ట్రంలోని బాష సంస్కృతి. సాంప్రదాయం.వేషాధారణ. నృత్యాలు వంట ప్రదర్శన చేసారు.ఈ సందర్భంగా ప్రిన్స్ పాల్ సదానందం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సర్దార్ వళ్ళాబాయ్ పటేల్ 140వ జన్మదినం పురస్కరించుకొని 20015 లో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ పేరిట ప్రవేశ పెట్టిందని. దేశంలోని ప్రతి రాష్ట్రానికి వివిధ రాష్ట్రాల సంప్రదాయాలనువిద్యార్థుల ద్వారా పరిచయం చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణ మనకు హర్యానా సంస్కృతిని ఎంపిక చేసినట్లు అయన తెలిపారు ఈ కార్యక్రమంలోమోడల్ పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ అంతర్గాం మండలంలోని లింగాపూర్‌లోని మోడల్ పాఠశాలలో గురువారం ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా హర్యాణ రాష్ట్రంలోని బాష సంస్కృతి. సాంప్రదాయం.వేషాధారణ. నృత్యాలు వంట ప్రదర్శన చేసారు.ఈ సందర్భంగా ప్రిన్స్ పాల్ సదానందం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సర్దార్ వళ్ళాబాయ్ పటేల్ 140వ జన్మదినం పురస్కరించుకొని 20015 ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ పేరిట ప్రవేశ పెట్టిందని. దేశంలోని ప్రతి రాష్ట్రానికి వివిధ రాష్ట్రాల సంప్రదాయాలనువిద్యార్థుల ద్వారా పరిచయం చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణ మనకు హర్యానా సంస్కృతి ని ఎంపిక చేసినట్లు అయన తెలిపారు.

## అంగడి వేలం పాట దక్కించుకున్న పోరండ్ల రమేష్

◆ **మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్**





**జమ్మికుంట, మార్చి 27 (జనంసాక్షి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో అంగడి ఫీజులు వసూలు చేయుటకు గాను వేలం నిర్వహించగా పరకాలకు చెందిన పోరండ్ల రమేష్ 40,61,000 రూపాయలకు వేలం పాట దక్కించుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ అంగడి ఫీజులు వసూలు చేయటకై పలు మండలాల నుండి 23 మంది డిడి తీసి వేలం పాటలో పాల్గొనగా, పరకాలకు చెందిన పోరండ్ల రమేష్ వేలం పాటలో దక్కించుకున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జి. రాజి రెడ్డి మెనేజర్, ఆర్ఐ.భాస్కర్, ఎస్ ఐ. సదానందం, జూనియర్ అసిస్టెంట్ అనిల్, తదితరులు పాల్గొన్నారు.



# ముందస్తు అరెస్ట్

**సుల్తానాబాద్,మార్చి 27(జనంసాక్షి) :**
రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని నోనిరసన చేస్తున్న మాజీ సర్పంచులను పోలీసులు అదుపులోకి తీసుకొని ముందస్తు అరెస్టు చేశారు. గత కొంతకాలం పెండింగ్లో ఉన్న సర్పంచ్ల బిల్లులను చెల్లించాలని వారి డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో గర్రెపల్లి మాజీ సర్పంచ్ వీరగోని సుజాత రమేష్ గౌడ్, నారాయణ రావు పల్లి మాజీ సర్పంచ్ మొలుగూరి వెంకటలక్ష్మి అంజయ్య గౌడ్, కాట్నపల్లి మాజీ సర్పంచ్ మోరపల్లి మోహన్ రెడ్డి, మియాపూర్ మాజీ సర్పంచ్ కొయ్యడ స్వప్న అరుణ్ గౌడ్, తదితరులను ముందస్తు అరెస్టు చేశారు.

## మురుగునీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని వినతి



**సుల్తానాబాద్,మార్చి 27(జనంసాక్షి) :**
కాలనీలో మురుగునీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక స్వప్న కాలనీ వాసులు సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ మహ్మద్ నియాజ్ కు వినతిపత్రం అందించారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ పరిధిలోని స్వప్న కాలనీలో పలు చోట్ల మురుగునీరు నిల్వ ఉండి దుర్గంధం వెదజల్లుతున్నాయని తద్వారా దోమలు ఈగలు వ్యాప్తి చెందుతూ కాలనీలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. మురుగునీరు నిల్వ ఉన్న చోట శాశ్వత డ్రైనేజీ నిర్మాణం చేపట్టి నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన కమిషనర్ కాలనీ వాసులతో మాట్లాడుతూ తక్షణమే కాలనీలో నీరు నిల్వ లేకుండా చర్యలు చేపడతామని ఎలాంటి చెత్త చెదారం డ్రైనేజీలో వేయకుండా చూడాలని త్వరలోనే శాశ్వత డ్రైనేజ్ నిర్మాణం చేపట్టి పరిష్కారం చూపిస్తామన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు

నాయకులు సింగిల్ విండో చైర్మన్ కేడీసీసీ జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్, తదితరులు ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షులు అక్బర్ అలీ తదితరులు హాజరై ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా ముస్లిం మైనార్టీలకు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడంలో భాగంగా గురువారం స్థానిక పద్మనాయక కల్యాణ మండపంలో ముస్లిం మైనార్టీ నేతలకు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేశారు. సందర్భంగా మైనార్టీ నాయకులతో కలిసి సహపంక్తి భోజనంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణు, తహసిల్దార్ రామచంద్రరావు, కాంగ్రెస్ పార్టీ నేతలు పన్నాల రామన్న, ధన నాయ క్ శ్రీనివాసరావు, కృష్ణ, గరిగే శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలుక సతీష్, తొర్రీకొండ ప్రభాకర్, న్యాథరి శ్యాంసుందర్, సాయి రి మహేందర్, మీసా సత్యనారాయణ, అమీర్ శెట్టి రాజలింగం, అమీర్ శెట్టి తిరుపతి, ముస్లిం మైనార్టీ నాయకులు కలీం, సలీం, గోరే, పుచ్చు, తోపాటు హైదర్ నదీమ్, హకీం తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి పోటీలకు రామడుగు విద్యార్థి



**రామడుగు(జనంసాక్షి):**
కరీంనగర్ జిల్లాలో జరిగిన తెలంగాణ రాష్ట్రహ్యాండ్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 46వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్స్ బాయ్స్ హ్యాండ్ బాల్ చాంపియన్షిప్లో కరీంనగర్ జట్టు ప్రథమ స్థానం పొంది జాతీయ స్థాయి పోటీలకు తెలంగాణ జట్టు తరుపున రామడుగుకు చెందిన నీలం సాయిరాం క్రీడాకారుడు అత్యంత ప్రతిభ కనబరిచి ఈనెల 26నుండి 30వరకు వరకు బీహార్లోలో జరిగే జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికయినట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర రావు బాసర వేణి లక్ష్మణ్ తెలిపారు ఈ ఎంపిక పట్ల డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్ ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నందలి మహిపాల్ జనార్ధన్ పేట అధ్యక్షా కార్యదర్శులు,వైస్ ప్రెసిడెంట్ కాసర్ల ఆనంద్ కుమార్ రమణ రావు ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రభాకర్ కోచ్ మూల వెంకటేష్ ఉమ్మడి జిల్లా హ్యాండ్ బాల్ సంఘ బాధ్యులు పెద్దపల్లి కన్వీనర్ సురేందర్ సిరిసిల్ల కృష్ణహరి,జగిత్యాల కన్వినర్ పెద్దబోయిన శ్రీనివాస్, ప్రేమ్, విద్యాసాగర్ సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు

## మే 31 వరకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తు గడువు పొడిగింపు

**– జిల్లా ఇంచార్జి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్**

పెద్దపల్లి,మార్చి 27(జనంసాక్షి) :
2024–25 విద్యా సంవత్సరంలో పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ ల దరఖాస్తు గడువు మే 31 వరకు పొడిగించడం జరిగిందని జిల్లా ఇంచార్జి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న అర్హులైన ఎస్సి, ఎస్టీ ,బీసీ, ఈబీసీ, మైనారిటీ విద్యార్థిని, విద్యార్థులు, కళాశాలల ప్రిన్సిపాల్స్ తమ కళాశాలల్లోనీ విద్యార్థిని, విద్యార్థులు అందరూ వారి అర్హతలను బట్టి ఉపకార వేతనాలను హెచ్ టి టి పి ఎస్// తెలంగాణ ఈపాస్. సీగ్.గౌ.ఇన్ వెబ్ సైట్ లో మే 31 , 2025 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా ఆయా కళాశాల ప్రిన్సిపాల్ ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాలని జిల్లా ఇంచార్జి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్ ఆ ప్రకటనలో కోరారు.

## మాల్ ప్రాక్టీస్కు ప్రయత్నించిన ఘటనలో 11 మంది పై కేసు నమోదు

### జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

తెలిపిన వివరాల ప్రకారం.. జుక్కల్ జిల్లా పరిషత్ పాఠశాల పరీక్ష కేంద్రంలో గణితం పరీక్ష రాస్తున్న ఓ విద్యార్థికి సబ్జెక్టు సరిగ్గా రాదు. దీంతో విద్యార్థి తండ్రి పాఠశాలలో వాటర్ సప్లయ్ చేస్తున్న ఓ వ్యక్తితో మాటలతో మచ్చిక చేసుకుని. అతనికి ఓ తెల్ల కాగితం ఇచ్చి తన కొడుకు వివరాలు చెప్పి ప్రశ్నలను రాసుకుని రావాలని పంపించాడు. తెల్ల కాగితాన్ని సదరు వ్యక్తి విద్యార్థికి ఇచ్చాడు. కాసేపటికి 5 ప్రశ్నలతో కూడిన కాగితాన్ని ఆ విద్యార్థి సదరు వ్యక్తి అందించాడు. అతను ఆ కాగితాన్ని తిరిగి విద్యార్థి తండ్రికి ఇచ్చాడు. అనంతరం విద్యార్థి తండ్రి ఆ పేపర్?ను గ్రామ పంచాయతీ కారోబార్?కు ఇచ్చి జవాబులు తేవాలని చెప్పాడు. ఆ పేపర్?ను ఫొటో తీసుకున్న కారోబార్? అక్కడే ఉన్న విలేకరికి పంపించాడు. అలాగే ఆ పేపర్ కారోబార్? నుంచి ఓ యూట్యూబ్ రిపోర్టర్?కు చేరగా అతని నుంచి మరో రిపోర్టర్?కు వాట్సాప్?లో పంపారు. సదరు విలేకరి ఆ పేపర్?ను ఓ క్లిప్పింగ్ తయారు చేసి లోకల్?గా ఉన్న డిజిటల్ మీడియా గ్రూపులో షేర్ చేశాడు. తర్వాత ఓ మైనర్? బాలుడు పరీక్ష కేంద్రానికి వెళ్లి మరొక మైనర్? బాలుడి ఫోన్? నుంచి ప్రశ్నలతో కూడిన పేపర్?ను ఫొటో తీసి కారోబార్?కు పంపించి డిలీట్ చేశారు. పోలీసులు ఈ విషయాన్ని గుర్తించి ప్రశ్నలు బయటకు వెళ్లకుండా విచారణ చేపట్టి 8 మంది నిందితులను అరెస్ట్? చేశారు. ఓ యూట్యూబ్? ఛానల్? విలేకరితో పాటు వాట్సప్? గ్రూప్? అడ్మిన్?, మరో మైనర్? పరారీలో ఉన్నారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి, ఎస్?బీ సీఐ తిరుపయ్య పాల్గొన్నారు.



# సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**పెద్ద కొడప్గల్ మార్చి 27 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండలంలోని బాబుల్ గావ్ గ్రామంలో గురువారం ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి రూ.10 లక్షల రూపాయలతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఆధ్వర్యంలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## నలంద ప్రీ ప్రైమరీ విధ్యార్థుల ఎక్స్ పో

**ఆర్మూర్, మార్చి 27 ( జనం సాక్షి):**
ఆర్మూర్ పట్టణ పరిధిలోని మామిడిపల్లి నలంద ప్రీ ప్రైమరీ విద్యార్థుల ప్రతిభ ఎక్స్ పో ఎంతగానో ఆకట్టుకున్నాయి. స్కూల్ ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ సాగర్, రాజేంద్రప్రసాద్ లు మాట్లాడుతూ ఆర్మూర్ లోనే మొదటిసారిగా ఎక్స్పో ప్రదర్శన నిర్వహించడం గర్వంగా ఉందని చెప్పారు.చిన్ననాటి నుండే విద్యార్థులకు ప్రతి విషయం పట్ల అవగాహన, పట్టు సాధించడం జరుగుతుందన్నారు.ఇ%శీ%జనీర్,డాక్టర్,టీచర్, లాయర్, ఫార్మర్ వేశాధారణలో విద్యార్థులు ఉండి, టాస్కులను ఆంగ్లంలో అనర్గళంగా చెప్పడం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలు అడగగా చాలా సంతోషం వ్యక్తం చేస్తూ పాఠశాల యాజమాన్యాన్ని అభినందనలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం,ప్రీ ప్రైమరీ టీచర్స్ అపూర్వ, అరుంధతి, సౌమ్య,జ్యోతి, నవనీత, మమత ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

# పట్టణ నాయి బ్రాహ్మణ నూతన కార్యవర్గం ఎన్నిక

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి27 (జనం సాక్షి)**
పట్టణ నాయి బ్రాహ్మణ నూతన కార్యవర్గన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోన్నట్లు గౌరవ అధ్యక్షులు జొన్నల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యక్షులుగా మంగళూరు సాయికుమార్, ఉపాధ్యక్షులుగా జొన్నల వేణు, క్యాషియర్ కడెం దేవరాజు, కార్యదర్శి దుబ్బాక మురళి, సంయుక్త కార్యదర్శి నవీన్, ముఖ్య సలహాదారులుగా మంగళారపు సుదర్శన్, జనపాల రామస్వామి తదితరులను ఎన్నుకున్నామన్నారు.

# ఏప్రిల్ 3 న ఎస్సీ,ఎస్టీ కమిషన్ జిల్లాకు రాక

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 27 (జనంసాక్షి)**
ఏప్రిల్ 3న రాజన్న సిరిసిల్ల జిల్లాకు రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ తో, ఐదుగురు సభ్యులు జిల్లాలో పర్యటించనున్నారు. చైర్మన్ బక్కి వెంకటయ్య,సభ్యులు కుస్రం నీలాదేవి,రాంబాబు నాయక్,కొంకటి లక్ష్మీనారాయణ,జిల్లా శంకర్, రేణికుంట ప్రవీణ్ లు వేములవాడకు రానున్నారు. 4 న ఉదయం శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుంటారు. ఉదయం 11 గంటలకు రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయానికి చేరుకుంటారు.జిల్లా ఉన్నతాధికారులతో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులు సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.